News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :48 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




- సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల, పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్టుగా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

# కమనీయం...రమణీయం

## భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం...

## పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



- రామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం
- వైభవంగా సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది.

వివరాలు 2లో..



## మౌలిక వసతుల కల్పనతో.. ఆకర్షిత భారత్

- పాంబన్ వర్టికల్ రైల్వే వంతెనను జాతికి అంకితం చేసిన ప్రధాని
- పలు జాతీయ రహదారుల ప్రారంభం
- తమిళంపై గౌరవం ఉంటే ఆ భాషలోనే సంతకాలు చేయాలని డీఎంకే నేతలకు హితవు



వివరాలు 2లో..

- ప్రారంభోత్సవాలకు హాజరుకాని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

## కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే

కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయపం మైన వాటా కోసం కొట్లాడాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జలసౌధలో ఇరిగేషన్ అధికారులు, సీనియర్ అడ్వొకేట్, ఇరిగేషన్ ఆఫీసర్స్, లీగల్ కన్సల్టెంట్ తో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటి నిర్వహించారు. కృష్ణా ట్రిబ్యునల్ లో ప్రభుత్వం తరపున జస్టిస్ వైద్యనాథ్ వాదనలు వినిపించనున్న సంగతి తెలిసిందే. కృష్ణా ట్రిబ్యునల్ ముందు సమర్పించిన వాదనలపై మంత్రికి వివరించారు. అలాగే ఏప్రిల్ 15,16,17న జరిగే




వివరాలు 2లో..

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సీఎం భోజనం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్



రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే... సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ప్రజా ప్రతినిధులు భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఇప్పటికే పలువురు లబ్దిదారుల ఇళ్లల్లో భోజనం చేశారు. ఇదిలా ఉండగా.. కొత్తగూడెం జిల్లా సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సన్నబువ్వ భోజనం చేశారు సీఎం రేవంత్ .ఆదివారం ( ఏప్రిల్ 6 ) శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న సీఎం.. అనంతరం బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బూరం శ్రీనివాసరావు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశారు. లబ్దిదారుని ఇంటిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సహా జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులు భద్రతా చర్యలను పరిశీలించారు. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం... సారపాకలో సన్నబియ్యం భోజనం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఇంటికి భోజనానికి విచ్చేయడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.

## ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది

- GolStats తాజా గణాంకాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించిందని వెల్లడి
- కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపు



రఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోం దని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. 2024-25 సంవత్సరానికి గాను మన రాష్ట్రం దేశంలోనే రెండవ అత్యధిక వృద్ధి రేటును నమోదు

వివరాలు 2లో..

## ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం
- మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు
- ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన

వివరాలు 2లో..

మెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం



# పర్యావరణం ప్రమాదంలో పడింది



- కంచ గచ్చిబౌలి భూముల వివాదం... కేటీఆర్ బహిరంగ లేఖ
- కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిరక్షణకు కేటీఆర్ పిలుపు
- ప్రభుత్వం పర్యావరణంపై దాడి చేస్తోందని విమర్శలు
- భూముల అమ్మకం రద్దు చేయాలని డిమాండ్
- హెచ్‌సీయూ తరలింపు బెదిరింపులను ఖండిస్తున్నట్టు వెల్లడి

వివరాలు 2లో..

# కమనీయం.. రమణీయం





కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు. కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో.. ఆకర్షిత భారత్

రామేశ్వరం ద్వీపానికి వెళ్లేందుకు నూతనంగా నిర్మించిన పాంబన్ వర్టికల్ రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. వంతెనతో పాటు పట్టాలకు రూ.700 కోట్లు వెచ్చించినట్లు పేర్కొన్నారు. ఈ వంతెనపై నుంచి ప్రయాణించే తొలి రైలు రామేశ్వరం–తాంబరం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు తమిళనాడులోని రాణిపేట నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విళ్లుపురం– పుదుచ్చేరి, పూండియన్‌కుప్పం– సత్తనాథపురం, చోళపురం–తంజావూరు సెక్షన్ల మధ్య పూర్తయిన మొత్తం 134 కి.మీ 4 వరుసల జాతీయ రహదారులను ప్రారంభించారు. ఈ 4 రహదారుల నిర్మాణ విలువ రూ.8,300 కోట్లుగా ప్రధాని పేర్కొన్నారు.

**వంతెన నిర్మాణం.. దేవుడిచ్చిన అవకాశం**

పాంబన్ నూతన వంతెన, హైవేలను జాతికి అంకితం చేసే కార్యక్రమం, బహిరంగ సభను రామేశ్వరం ద్వీపంలో ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని తమిళ పలకరింపుతో మొదలుపెట్టి, హిందీలో కొనసాగించారు. శ్రీరామ నవమి, భాజపా ఆవిర్భావ దినోత్సవం రోజే ఈ సేతును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వందేళ్ల క్రితం పాత బ్రిడ్జిని నిర్మించే అవకాశం గుజరాత్ వ్యక్తికి లభించిందని, ఇప్పుడు కొత్తది కట్టే అవకాశం కూడా గుజరాత్ వ్యక్తికే (మోదీ) దొరికిందన్నారు. ఈ వంతెన కొత్త సాంకేతికతను, సంస్కృతిని తీసుకొచ్చిందంటూ అధికారులు, కార్మికుల శ్రమను అభినందించారు. అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరాన్ని సాంకేతికత, ఆధ్యాత్మికతలు కలగలిసిన పుణ్యభూమిగా మోదీ అభివర్ణించారు. 'జమ్మూ కశ్మీరులో చినాబ్ నదిపై మేం నిర్మించిన రైల్వే బ్రిడ్జి ప్రపంచంలోని ఎత్తైన వాటిలో ఒకటి. ముంబయి తీరంలో సముద్రంపై దేశంలోనే పొడవైన అటల్ సేతు నిర్మించాం. ఇప్పుడు దక్షిణాదిలో దేశంలోనే తొలిసారిగా వర్టికల్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఇందుకు భగవంతుడే నాకు అవకాశమిచ్చారు. ఈ ప్రాజెక్టులతో వాణిజ్య, ఉద్యోగ, పర్యాటక అవకాశాలు పెరుగుతాయి. పదేళ్లలో భారత వృద్ధి రెండింతలు కావడానికి మంచి మౌలిక వసతులే కారణం. ఇందుకోసం బడ్జెట్ను 6 రెట్లు పెంచాం' అని ప్రధాని వివరించారు.

**వేగంగా రైల్వే ప్రాజెక్టులు**

'దేశపు తొలి బులెట్ రైలు ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వే వ్యవస్థను ఆధునికీకరిస్తున్నాయి. మౌలిక వసతులు పెరిగితేనే దేశం వృద్ధి చెందుతుంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో జరిగిందిదే. ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసంధానిస్తూ నిర్మిస్తున్న హైవే ప్రాజెక్టులతో ప్రతి రంగంలోనూ ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఈ తరహా మౌలిక వసతులతోనే ప్రపంచంలో భారత్‌కు ఆకర్షణ పెరిగింది' అని ప్రధాని వివరించారు. మత్స్యకారుల కోసం ఆధునిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గత పదేళ్లలో 3,700 మందికి పైగా మత్స్యకారులను శ్రీలంక నుంచి వెనక్కి రప్పించామని, సుమారు 600 మంది గతేడాదిలోనే వచ్చారని చెప్పారు. అక్కడ ఉరిశిక్ష పడ్డవారిని కూడా తమ ప్రభుత్వం కాపాడిందని గుర్తుచేశారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ పాంబన్ కొత్త వంతెనను ప్రపంచంలోనే అత్యున్నత సాంకేతికతతో రూపొందించారని చెప్పారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర సహాయమంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు మంత్రులు తంగం తెన్నెరసు, రాజకన్నప్పన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఆయన నీలగిరి జిల్లా పర్యటనలో ఉన్నారు. మరోపక్క ప్రధాని పర్యటన వేళ వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నల్లజెండాలు ప్రదర్శించింది.

**రామసేతు మీదుగా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ప్రధాని**

ప్రధాని మోదీ ఆదివారం ఉదయం శ్రీలంక పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్‌లో రామేశ్వరం చేరుకున్నారు. ఏరియల్ వ్యూ ద్వారా రామసేతు ఆనవాళ్లను పరిశీలించారు. అనంతరం రామేశ్వరంలో రోడ్‌షో నిర్వహించి, రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి పాంబన్ కొత్త వంతెన మీదకు చేరుకుని పరిశీలించారు. అక్కడే మీట నొక్కి బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం వారధి కిందుగా భారత తీరగస్తీ దళానికి చెందిన ఓడ ప్రయాణించింది. ప్రధాని వెళ్లగానే, కొత్త వంతెనను కిందికి దించే క్రమంలో మరమ్మతు చేయాల్సి వచ్చింది. ఓ వైపు ఎక్కువగా వంగిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. తర్వాత అధికారులు దాన్ని సరిచేసే పనిలో నిమగ్నమయ్యారు.

**డీఎంకేపై మోదీ విమర్శనాస్త్రాలు**

రామేశ్వరం బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ అధికార పార్టీ డీఎంకేపై విమర్శనాస్త్రాలు సంధించారు. పార్లమెంటు స్థానాల పునర్విభజన, త్రిభాషా విధానంపై డీఎంకే పోరాడుతున్న నేపథ్యంలో ఇవి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'తమిళనాడు నుంచి కొందరు నేతల పత్రాలు నా దగ్గరికొస్తుంటాయి. ఎప్పుడూ ఆ నేతలు తమిళంలో సంతకాలు చేసిందిలేదు. తమిళంపై గౌరవముంటే కనీసం మీ సంతకాలైనా తమిళ భాషలో చేయండని వారికి చెబుతుంటా'నని చురకలంటించారు. తాము తమిళాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇక్కడి పేదపిల్లలు వైద్య విద్యను తమిళ మాధ్యమంలో చదివేలా అవకాశమివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తాము రాష్ట్రానికి కొత్తగా 11 వైద్య కళాశాలలు ఇచ్చామని గుర్తుచేశారు. 2014 కంటే ముందు కేటాయింపులతో పోల్చితే గత పదేళ్లలో రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు పెరిగాయని గణాంకాలతో సహా ప్రధాని వివరించారు.

# పర్యావరణం ప్రమాదంలో పడింది

కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ విధ్వంసం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 400 ఎకరాలకు సంబంధించిన భూ వివాదం నేపథ్యంలో... కేటీఆర్ నేడు తెలంగాణ ప్రజానీకానికి, విద్యార్థి లోకానికి, పర్యావరణవేత్తలకు బహిరంగ లేఖ రాశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆందోళన వెలిబుచ్చారు. దాదాపు 400 ఎకరాల పచ్చని భూమి, వందలాది వృక్ష జాతులు, పక్షులు, జంతువుల ఆవాసం ప్రమాదంలో పడిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక లబ్ధి కోసం పర్యావరణాన్ని నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడవిని కాపాడుకోవడానికి శాంతియుతంగా చేస్తున్న పోరాటానికి కేటీఆర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థులపై నిందలు వేయడం, యూనివర్సిటీని తరలిస్తామని బెదిరించడం ప్రభుత్వ రియల్ ఎస్టేట్ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఎకో పార్క్ పేరుతో ప్రభుత్వం సరికొత్త మోసానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. అడవిని కాపాడాల్సింది పోయి, భూమిని ఆక్రమించడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. నిరసనలు కొనసాగితే హెచ్‌సీయూను వేరే ప్రాంతానికి తరలిస్తామని ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను ఆయన ఖండించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గచ్చిబౌలి, హెచ్‌సీయూలను కాపాడతామని బీఆర్ఎస్ పార్టీ తరపున కేటీఆర్ హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించి, భూముల అమ్మకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది

- మొదటి పేజి తరువాయి

చేసినట్లు GoIStats తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. "మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించింది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే మన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభం నుంచి వృద్ధి పథంలోకి తీసుకెళ్లాయి. రాష్ట్రాన్ని నూతన విశ్వాసంతో ముందుకు నడిపించాయి. వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో విస్తృత పునరుజ్జీవనం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీ పెట్టుబడులు ఈ ప్రగతికి చోదకాలుగా నిలిచాయి. ఈ సామూహిక విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ నా అభినందనలు. మనం కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ మీడియాలో ఏపీ ఘనతపై వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా చంద్రబాబు తన ట్వీట్ లో పంచుకున్నారు.

## కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే

- మొదటి పేజి తరువాయి

వాదనలపై సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ ఉత్తమ్ కు వివరించారు. కృష్ణా జలాల్లో న్యాయపరమైన వాటా కోసం వాదనలు కొనసాగిస్తామన్నారు.
ఈ సందర్భంగా నిజమైన వాటా దక్కేలా ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని సూచించారు ఉత్తమ్. చట్టపరంగా తెలంగాణ
నీటి హక్కులను సాధించాలన్నారు. లీగల్ టీంకు ప్రభుత్వం తరపును ఫుల్ సపోర్ట్ ఉంటుందన్నారు. దశాబ్దాలుగా నీటి కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. అవసరమైతే ట్రిబ్యునల్ ముందు తానే హాజరవుతానన్నారు ఉత్తమ్.

## ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- మొదటి పేజి తరువాయి

ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామీ వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

## వైకాపా నేత అహ్మద్ బాషా అరెస్టు

కడప: కడపకు చెందిన వైకాపా కీలక నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. కువైట్‌కు వెళ్లేందుకు ముంబయి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన్ను ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని, కడప పోలీసులకు అప్పగించారు. 2022లో కడప వినాయకనగర్‌లో తలెత్తిన ఓ స్థల వివాదంలో జరిగిన ఘర్షణలో ముస్తాక్ అహ్మద్ అనే వ్యక్తిపై అహ్మద్ బాషా తన అనుచరులతో కలిసి దాడి చేశారు. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేకెత్తించగా.. ఆయనపై వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనను అరెస్టు చేస్తారన్న భయంతో అహ్మద్ బాషా దుబాయ్‌లో తలదాచుకుంటున్నారు. రంజాన్ నేపథ్యంలో ఇటీవల కడపకు వచ్చారు. శనివారం రాత్రి తిరిగి వెళ్లేందుకు ముంబయి విమానాశ్రయానికి చేరుకోగా.. అప్పటికే ఆయనపై లుకౌట్ నోటీసులు జారీ చేయడంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పోలీసులు ముంబయి నుంచి కడపకు తీసుకొస్తున్నారు. కడపలోని పోలీస్ స్టేషన్లలో అహ్మద్ బాషాపై పలు కేసులున్నాయి. సోమవారం నిందితుడిని కడప కోర్టులో హాజరుపరిచిన అనంతరం మిగిలిన కేసుల్లో కూడా పీటీ వారెంట్లపై అదుపులోకి తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు.

**గతంలో నోటీసులు**

అహ్మద్ బాషాకు కడప చిన్నచౌకు పోలీసులు గతేడాది నోటీసులు అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, కడప ఎమ్మెల్యే మాధవరెడ్డిలపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారనే అభియోగాలపై గతంలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. తాను విచారణకు రాలేనంటూ, 15 రోజుల సమయం కావాలంటూ అప్పట్లో ఆయన పోలీసులకు లేఖ పంపారు. తర్వాత హాజరు కాలేదు.

**అరాచకవాది అహ్మద్!**

జగన్ ప్రభుత్వ హయాంలో కడపలో వైకాపా కీలక నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషా సాగించిన అరాచకాలు అన్నీఇన్నీ కావు. గత అయిదేళ్లపాటు నగరంలో భూములను ఆక్రమించుకోవడం, ప్రశ్నిస్తే దాడులకు పాల్పడడం, ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు ప్రజలకు బహిరంగ హెచ్చరికలు జారీ చేసేవారు.. తన అన్న అధికారాన్ని అడ్డు పెట్టుకొని చెలరేగిపోయారు. ఆ అరాచకాలు మచ్చుకు కొన్ని పరిశీలిస్తే..

కడప నగరంలోని వినాయకనగర్‌కు సమీపంలో నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా వెంచర్లు వేశారు. ఈ అక్రమ లేఅవుట్కు అప్పట్లో తెదేపాలో ఉన్న జమీల్ బాషా స్థలాన్ని ఆక్రమించుకొని రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమాన్ని ప్రశ్నించిన జమీల్‌తోపాటు ఆయన సోదరుడు ముస్తాక్‌పై 2022 నవంబరు 11న అహ్మద్ బాషా దాడులకు పాల్పడ్డారు. బాధితులకు తీవ్ర గాయాలయ్యాయి. చివరకు బాధితులపై తీవ్ర ఒత్తిడి చేసి బలవంతంగా కేసులు రాజీ చేసుకోవడంతోపాటు ఆస్తిలో కొంత వదులుకునేలా చేశారు. చివరకు వారిని వైకాపాలో చేర్పించుకున్నారు. ఇంత జరిగినా.. అప్పట్లో పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణ విషయమై ఇరు పార్టీల నేతలు కడప రెండో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన అహ్మద్ బాషా పోలీసుల ఎదుటే తెదేపా కార్యకర్తలపై దాడులకు దిగారు. ఈ సమయంలో మీడియాతో మాట్లాడుతూ తెదేపా పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిలను అసభ్య పదజాలంతో దూషించారు. నీ ఇంటికొచ్చి బయటికి ఈడ్చి.. కొడతానంటూ బూతులు తిట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా అసభ్య పదజాలాన్ని వినియోగించారు. కొన్ని వర్గాల వారి మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించారు.

కడప నగరంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇష్టారాజ్యంగా వెంచర్లు వేశారు. అనుమతుల్లేని ప్లాట్లను ప్రజలకు అంటగట్టి, వారు ఇబ్బంది పడేలా చేశారు. కడపలో ఇతర పార్టీల వారు కార్యకలాపాలు సాగించకుండా అడ్డుకున్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో ప్రజలు నిరసనలు తెలపకుండా అడ్డుకున్నారు. చివరకు ఓ సందులో దీక్షలు చేసుకోవాల్సి వచ్చింది.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్... ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ.1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ.74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు. ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్–19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.
ఇతర సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓల నష్టాలు
ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్లు (రూ.63 వేల కోట్లు) నష్టపోయారు.
మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 774 మిలియన్ డాలర్లు (రూ.6,363 కోట్లు) నష్టపోయారు.

## భద్రాచలం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో సారపాక లోని బిపిఎల్ హెలిపాడ్ లో 11 గంటలకు విచ్చేశారు. తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు వ్యవసాయ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. 11:05 నిమిషాలకు భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మండపానికి బయలుదేరారు.

## సీతారామ కళ్యాణం లో అన్నదానం దాత యువ నాయకుడు శ్రీకాంత్




**ఏప్రిల్ 06 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ పూలమామిడి గ్రామంలో శ్రీ సీతరామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో అన్నదానానికి 1 క్వింటాల్ బియ్యం అందచేసిన సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో గుట్ట రామస్వామి కళ్యాణ మహోత్సవంలో అన్నదానానికి చెరకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట పట్టణానికి చెందిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, 1 క్వింటాల్ బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో బండ్ల రవి,తోయేటి శ్రీనివాస్,మల్లుపల్లి బాపు రెడ్డి, శ్రీధర్,మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం.

- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ( ప్రతినిధి సాయి కౌశిక్),ఏప్రిల్ 06,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధికి అతి సమీపంలో ఉన్న పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కోలహాలాల మధ్య ఎంతో కన్నుల పండుగగా జరిగింది. అనంతరం వచ్చిన భక్తులందరూ కూడా తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాసరావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, అన్నెం ఏడుకొండలు రెడ్డి, మోర్తాల రామిరెడ్డి జయచంద్రారెడ్డి చేకూరి రామ్మోహన్రావు, పుట్టి వెంకటయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి దామెర్ల రేవతి పోతు గుంట్ల బాలకృష్ణ, సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సింగిరెడ్డి గోపి రెడ్డి దుద్దుకూరు శ్రీనివాసరావు పుట్టి శ్రీనివాసరావు విజ్జగిరి రవితేజ పంతాడి అంజి మరియు గ్రామంలోని పెద్దలు రామభక్తులు మరియు గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం చూసి తరించిన భక్తజనం..





- ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు.
- రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 06,** జగదానంద కారకుడు, జగదభి రాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.

లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు.

శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.

కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీ రామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్ల వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య

ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.

రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.

మిథిలా స్టేడియానికి చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శశాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. పాల్గొన్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్.

ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.

స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.












## శ్రీ రాముని సేవలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,** భద్రాద్రి నందు జరిగిన శ్రీరాముడు కళ్యాణం సందర్భంగా రామ భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణం సందర్భంగా భక్తులకు సంఘ సభ్యుల కార్యాలయము నందు పులిహోర, పానకం మరియు మజ్జిగ పాకెట్స్ అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు భూషణ్ రావు మాట్లాడుతూ శ్రీ రామ భక్తులకు సేవాకార్యక్రం నిర్వహించడం చాల సంతోషంగా ఉంది అని చెప్పారు. అదేవిధంగా డాక్టర్ గోళ్ళ భూపతి రావు, రామచందర్ రావు మరియు తులసీదాస్ లు మాట్లాడుతూ రాముడి పాలన వారి మార్గం లోనే మనందరం నడుచుకోవాలని నిజాయతీగా పేదవారికి సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని తెలియ చేసారు. భవిష్యత్తు లో కూడా ఇ టువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ,సత్యనారాయణ,రామచందర్ రావు, తులసీదాస్ ,భాస్కర్, ప్రసాద్, మణి కుమారి ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యంతో పేదోడి ఇంట్లో భోజనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**బూర్గంపహాడ్ మండలం మండలంలోని సారపాక పంచాయతీ పరిదిలోని ముత్యాలంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన బోరం శ్రీనివాస్ – రాధా గృహాన్ని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, బూర్గంపాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, మంత్రులను బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు హారతితో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా శ్రీరామనవమి









**పలమనేరు నియోజకవర్గం ఏప్రిల్ 6 సి కె న్యూస్**

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే,
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే

శ్రీరాముడు ఆజానుబాహుడు.పితృ వాక్య పరిపాలకుడు.ఏకపత్నీవ్రతుడు.శరణాగత సముద్రుడు.

ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా, పలమనేరు టౌన్, జవిళి వీధిలోని, శ్రీ కోదండ రామస్వామి భజన మందిరం నందు, శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

సీతారామలక్ష్మణ ఆంజనేయ గరుక్మంత సమేత,భజన మందిరం నందు, ఉదయాత్ పూర్వమే స్వామివార్లకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ప్రసాదం వినియోగం చేయడం జరిగింది

ఈ సందర్భంగా భజన మందిర దాత లేట్ ముద్దప్ప, పంచలోహ విగ్రహాల దాత జయరామయ్య,శాశ్వత ఉభయదారులు, చందాదార్ల పేర్లపై పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

వంశపారంపర్యంగా, గుడి నిర్వహణ బాధ్యతలు ఎంతో బాధ్యతగా....నిర్వహిస్తున్న, ఎల్లంపల్లి రాజన్న అనంతరం, ఆయన కుమారులు ఎల్లంపల్లి నరేంద్ర ,శ్రీనాథ్ ను గుడికి విచ్చేసిన భక్తులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీరామనవమి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

శ్రీ కోదండరామ స్వామి భజన మందిరం నందు పానకం మరియు పెసరపప్పు ఈత విసనకర్రలు స్వామి వారి ప్రసాదంగా పంచి పెట్టడం జరిగింది.

ఈ మహా ఉత్కృష్టమైన కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు కూడా పాలు పంచుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీరామనవమి వైభవాన్ని తిలకించి, భక్తి తన్మయత్వంతో పులకించిపోయారు.

అదేవిధంగా బజార్ వీధిలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు మజ్జిగ మరియు పానకం స్వామి వారి ప్రసాదంగా పంచిపెట్టారు.

# అర్ధరాత్రి సిపిఎం నాయకుల అరెస్టులను ఖండించండి.

**సిపిఎం అంటే పాలకులకు భయమెందుకు..**

**భద్రాచలం పట్టణసమస్యలు పరిష్కరించమనటం నేరమా..**

**అరెస్టులతో ప్రజా ఉద్యమాలు అనచలేరు.**

**పట్టణ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మా పోరాటం ఆగదు.**

**సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 6,** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ధమనకాండ సాగిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి కి భద్రాచలం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు భద్రాచలం పట్టణంలో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయటం అప్రజాస్వామిక చర్యగా సిపిఎం ఆరోపించింది. అర్ధరాత్రి సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది.ఇలా ప్రశ్నించే గొంతులను ఎంతకాలం అనిచివేస్తారని, ప్రజా ఉద్యమాలను అణిచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదని, అర్ధరాత్రి పోలీసులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి,బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లను అరెస్టు చేసి ఎక్కడో కిన్నెరసాని పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు ఒక ప్రకటనలో ఖండించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కారం చమని కోరడం నేరమా అని అన్నారు. సిపిఎం అంటే పాలకులకు భయం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనలో నష్టపోయిన భద్రాచలం ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ గత అనేక సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నదని, గత పాలకులు భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడవడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని మేనిఫెస్టో లో పెట్టిన కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నమేంటో చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంతో పాటు పలు గ్రామాలు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. గోదావరికి ఇరువైపులా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు అనుమతి కోరితే అరెస్టులు చేస్తారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు, లాఠీ చార్జీలు, అక్రమ కేసులు ఎటువంటి పద్ధతులు మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

## జులూరుపాడు న్యూ కాలనీలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**జులూరుపాడు న్యూ కాలనీలో శ్రీరామనవమిని చిన్నా పెద్దా అందరూ కలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రాండ్ గా జరుపుకున్నారు. వేడుకలు శ్రీరాముని కళ్యాణాన్ని తలపించేలా అంగరంగ వైభవంగా జరిగాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద స్థాయిలో ఏర్పాట్లు చేసి, భద్రాచలం తరహాలో శ్రీరామ కళ్యాణాన్ని నిర్వహించారు.

కళ్యాణం తర్వాత భక్తులకు బంశన్చా, పానీయాలు, ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

వేదికపై పాల్గొన్నవారిలో: మండ నర్సయ్య, కళ్యోజి రామస్వామి, బర్గడ రమేశ్, పానితి గోపాల్, పానితి కృష్ణవేణి, కళ్యోజి సునీత, రాజిని, మండ రంజిత్ ఉన్నారు.

యువజన సంఘ సభ్యులుగా: పసుపులేటి పవన్, కళ్యోజి దినేశ్, మౌళి, ఋషి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల మజ్జిగ ప్యాకెట్ల ఉచిత పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా, వివిధ ప్రాంతాలనుండి విచ్చేయు భక్తుల దాహార్తి తీర్చేందుకు, భద్రాచలం లోని "బాల్య మిత్ర బృందం" నన్నపనేని (కొర్రజుల గుట్ట) స్కూల్ పూర్వ విధ్యార్ధులచే, యాత్రికులకు 8000 మజ్జిగ ప్యాకెట్ల ఉచిత పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు లయన్ యేగి సూర్య నారాయణ మాట్లాడుతూ ఒక దగ్గర చదువుకున్న చిన్ననాటి స్నేహితులందరూ సమిష్టిగా కలసి ఇటువంటి సేవా కార్యక్రమాలు చపట్టడం అభినందనీయమని, వీరు ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్య నారాయణ, హరితమిత్ర డా. గోళ్ళ భూపతి రావు, అబ్రహాం పూర్వ విధ్యార్ధులు కామిశెట్టి కృష్ణార్జున రావు, అడ్డాల నారాయణ స్వామి, కప్పెర శ్రీను, బాపనయ్య, మల్లాడ శ్రీధర్, ఖాదర్ బాషా, హెల్థీ కమ్యూనిటీ సభ్యులు పద్మజ, శ్రీదేవి, కృష్ణ వేణి, రాజేశ్వరి, వాణి, గాయత్రీ, శ్రీవాణి, లక్ష్మి పరమేశ్వరి, సత్య స్రవంతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్....!

యాత్రికులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ చేసిన బివి రాజు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవలు అందించారు. ప్రధానంగా రామాలయం రోడ్డులో ప్రత్యేకస్టాలను ఏర్పాటు చేసి యాత్రికులకు భక్తులకు పులిహోర పానకం మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి లు మాట్లాడుతూ దేశ నలుమూల నుండి వచ్చి యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని పులిహోరతో పాటు పానకం మజ్జిగ మంచినీళ్లను కూడా అందిస్తున్నామని. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఈ విధంగా సహాయ చేయడం ఎంతో ప్రత్యేకమని బీవీ రాజు స్పష్టం చేశారు. దక్షిణ మధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో యాత్రికులకు సేవ చేయాలని లక్ష్యంతో తానే స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యానని ఇంత మంది భక్తులకు లేదనకుండా పులిహోర పానకం మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మిని ఈ సందర్భంగా బీవీ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అందించారు

# అన్నదాన కార్యక్రమానికి నిమిత్తం బియ్యం అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,** కరకగూడెం మండలం సమత్ బట్టుపల్లి గ్రామ పంచాయతీ లోని వీరాపురం గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి నిమిత్తం కమిటీ సభ్యులకు 25 కేజీ ల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బిజ్జా రామనాథం, మండల నాయకులు బరపటి వెంకన్న, పూనం బుచ్చయ్య, శ్రీను , కార్యకర్తలు,కమిటీ సభ్యులు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# నేషనల్ కిసాన్ సెల్ కన్వీనర్ గా ఒరిస్సా ఇంచార్జ్ గా, శ్రీనివాస్ రెడ్డి,

**శుభాకాంక్షలు తెలిపిన మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్**

**ఏప్రిల్ 06 (సీ కే న్యూస్)**





**చేగుంట:** కాంగ్రెస్ పార్టీ, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నూతనంగా తెలంగాణ కిసాన్ సెల్ నేషనల్ కో - ఆర్డినేటర్ కన్వీనర్ గా మరియు ఒరిస్సా రాష్ట్రానికి ఇన్చార్జిగా నియమితులైనందుకు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు, వారు మాట్లాడుతూ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలో, ఏ పదవి లేకపోయినా నిరంతరం ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాల్లో ఒక్కరై వారు చేసిన సేవలను గుర్తించి, వారికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు, అమ్మ సోనియమ్మ,మరియు అధ్యక్షులు మల్లికార్జున కార్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేసిన సేవలను గుర్తించి, వారికి, ఈపదవి ఇచ్చినందుకు, తల్లి సోనియమ్మకు అధ్యక్షులకు ముఖ్యమంత్రి కి, కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్, జనరల్ సెక్రెటరీ,ఎండి మోజామిల్, మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం.

- ప్రజలను ఐక్యం చేస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు.
- మతవిద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.
- కొత్తగూడెం శాసనసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- నవమి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**కొత్తగూడెం/చుంచుపల్లి : అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావం తో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కులాలు మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో బిజెపి, ఆర్ఆర్ఎస్, బజరంగ్ దళ్ లాంటి శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల్లో ఐక్యతను చాటుదాం.

- ఊరూ..వాడా ఒక్కతాటిపైకి రావడం అభినందనీయం.
- రెట్టింపు ఉత్సాహంతో పండుగలు జరుపుకుందాం.
- సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- కొత్తగూడెం బస్టాండు సెంటర్లో మహా అన్నదాన కార్యక్రమం, ఎస్ కే టి వారి ప్రసాద పంపిణీని ప్రారంభించిన సాబీర్ పాషా.
- జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నేత సాబీర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**శ్రీరామనవమి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొని ఐక్యతను చాటుదామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించు కొని కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు సెంటర్లో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని, రైల్వే స్టేషన్ సెంటర్లో ఎస్ కె టి సంస్థ ఏర్పాటు చేసిన ప్రసాద, మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు, అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో జరిగిన కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పండుగలవేళ ఊరూ..వాడా ఏకమై ఉత్సహంగా సంబురాలు జరుపుకోవడం, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ముఖ్యానంగా యువకులు బాధ్యత వహించడం శుభపరిణామమన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భావితరాల కు ఈ సంప్రదాయాన్ని అందించడం హర్షణీయమన్నారు. భవిషత్తులోనూ పండుగలను రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపోతు సాయి బాబు, నెరేళ్ల రమేష్, సత్యనారాయణ చారి, బండి నర్సింహ, దుర్గ, ఉత్సవ కమిటి సభ్యుల పాల్గొన్నారు.

# భద్రాచలం లో 9 ఏళ్ల తర్వాత మళ్ళీ మొదలైన సంప్రదాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 06,**తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు శ్రీరాముని జన్మదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 ఏళ్ల తర్వాత ఒక సంప్రదాయానికి మళ్లీ ప్రాణం పోశారు. తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో రామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించడం ఒక ఆనవాయితీ. అయితే 2015లో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ఆ ఏడాది ఆయన స్వయంగా భద్రాచలం వెళ్లి రాములోరి కి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కానీ ఆ తర్వాత ఈ సంప్రదాయం నిలిచిపోయింది.

మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం చేరుకుని శ్రీరామునికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

తెలంగాణలో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన భద్రాచలం రామాలయానికి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో మళ్లీ ఈ సంప్రదాయాన్ని ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. భక్తులు, ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు.

భద్రాచలంలో శ్రీరామ నవమి వేడుకలు ఎంతో వైభవంగా జరుగుతుండగా, ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి రాములోరికి కానుకలు సమర్పించడం ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. ఈ చర్య భక్తుల్లో మరింత భక్తి భావాన్ని నింపిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

- పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న భక్తులు.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని మొగిలిపాక. నాతాళ్లగూడెం. గ్రామాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు ఆనవాయితి ప్రకారం ఇక్కడ శ్రీరామ నవమి రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో ఎదురుకోళ్ల ఘట్టం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది శ్రీరాముడు అశ్వావాహనంపై సీతమ్మ సంప్రదాయ పల్లకిలో దేవాలయం నుంచి కల్యాణోత్సవం కోసం దేవాలయ ప్రాంగణంలోకి మండపానికి తరలించారు, అనంతరం ఆలయాల కళ్యాణ మండపాలలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి బృందంచే వైష్టవ సంప్రదాయ ప్రకారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో,స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, ఆలయ చైర్మన్ ముద్రస్వామి లక్ష్మారెడ్డి భారతి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఆలయ ధర్మకర్తలు భక్తులు వడి బియ్యం కట్న కానుకలను సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య ఆలయ ధర్మకర్తలు ముద్దసాని విజయసింహారెడ్డి ముద్దసాని మంజుల జడిగే వెంకన్న మొగిలిపాక పరశురాం ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి నవీన్ రెడ్డి రఘుపతి యాస అంజిరెడ్డి రెడ్డి మొగిలిపాక గోపాల్ సిద్దయ్య చారి నరేందర్ చారి సాగర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నాతాళ్ల గూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం మాజీ ఎంపీటీసీ మోటే నరసింహ ఆలయ ధర్మకర్తలు ఎం శ్రీశైలం ఎం పరంధాములు ఆర్ వెంకటేశం పి పాండు పి దాసు జి స్వామి యు సంజీవ ఎన్ లింగస్వామి కె రాజశేఖర్ యు లింగస్వామి కే సంజీవ బెలిదే వెంకటేశం గుప్తా భక్తులు తదితరులు పాల్గొన్నారు,



# శ్రీ రామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీతం రాజ్ సుధాకర్ మరియు విల్లూరి



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 06** : శ్రీ రామ నవమి సందర్భంగా విశాఖ దక్షిణ నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ ,ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతం రాజు సుధాకర్ 35 వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ శ్రీ రామ నవమి కళ్యాణం సందర్భముగా రామకృష్ణ నగర్ రామాలయం వెలంపేట రామాలయం,పెరికివీధి రామాలయం,కలుపాకలు నెల పండుగా అన్న సంతర్పణ వారి చేతుల మీదుగా వడ్డి%శీ%చడం జరిగినది వారు మాట్లాడుతూ దేవుడి కళ్యాణం రోజు ఊరంతా సందడి ఉదయం నుండి లోక కళ్యాణం చేసిన ఊరి పెద్దలు ఊరంతా పానకం పంపిణి చేసి తదనంతరం అన్న సమారాధన జరిపిన వారికీ దేవుని ఆశీస్సులు ఉంటాయని రాబోయే రోజుల్లో సీతారాముల కళ్యాణం ఇంకా గొప్పగా జరిపించాలని అందుకు నా వ%శీ%తు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు కార్యక్రమం లో టీడీపీ నాయకులూ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# శ్రీ రామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం పాల్గొన్న బత్తిన నవీన్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 06** : విశాఖ దక్షిణ నియోజకవర్గం 31 వ వార్డు లో శ్రీ రామనవమి పర్వదినాన వార్డులో గొల్లలపాలెం ఆర్ టీ క్లబ్ మరియు శెట్టి బలిజ సంఘాల ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాల్లో శ్రీ రామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతమ్మరాజు సుధాకర్ మరియు వార్డ్ యువ నాయకుడు బత్తిన నవీన్ కుమార్ అన్నసంతర్పణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. టి డి పి నాయకులు ,కార్యకర్తలు ,ట్రస్ట్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జాగ్జీవన్ రాం గొప్ప సంఘసంస్కర్త.

**సింగరేణి కాలరీస్ ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు కుమారస్వామి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు త్యాగాలు చేసిన మహా నాయకుడు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని శగరపు కుమారస్వామి కొనియాడారు. మణుగూరు పి వీ కాలనిలో 05-4-2025 రాత్రి మాదిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో శనిగరపు కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల కోసమె కాకుండా అన్ని వర్గాల అభ్యున్నతి కి కృషి చేసిన మహనీయుడు పార్లమెంటీరియన్ గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దురంధరుడు అట్టడుగు కులంలోపుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ ఆపరచాణక్యుడు సామాజిక న్యాయ స్వప్నికుడుఅని గుర్తు చేశారు. బాబూజీ 118వ జయంతి కార్యక్రమంలో కాజీపేట కృష్ణ ,మేకల ఈశ్వర్ ,కలగూర శంకర్ ,ఆదేర్ల సురేందర్ , చంద్రశేఖర్, రమేష్, ఈదునూరి రాజేష్, నరేందర్, నరసింహారావు , మందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**మాడుగులపల్లి సీకే న్యూస్ ఏప్రిల్ 6:** మాడ్గులపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ ఆఫీస్ నందు ఆదివారం బీజేపీపార్టీ 45ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆద్వార్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జి షేక్ బాబా గారు ముఖ్య అతిథిగా విచ్చేసినారు ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ భారత దేశంలోప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోని ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నర్సింహా బీజేవైఎం అసెంబ్లీ కన్వెనర్(సాగర్)కడియం సైదులుమండల మహిళా మోర్చా అధ్యక్షురాలు జక్క ఇందిరా మండల నాయకులు పొలగాని ప్రభాకర్ బాల్నే కృష్ణారెడ్డి దాసరి నాగరాజు రాచకొండ దశరధ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డివీరబోయిన సైదులు వేముల లక్ష్మన్ మేదరపు విద్యాసాగర్ రెడ్డి చిలుముల శ్రీనివాస్ రెడ్డి దారమళ్ళ నాగరాజు బూత్ అధ్యక్షులు వంగూరి కోటేష్ చిమట మహేష్ వై.సాయిరెడ్డి ఎ. శ్రీకాంత్ రెడ్డి కె.యాదగిరి రెడ్డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్.

- తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- ఘనంగా సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి గిరిప్రసాద్ 94వ జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,** పాల్వంచ: కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 94వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తి దాయకమని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్ణ చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్వంచ తాలుకా కేంద్రంగా గెరిల్లా దళాలకు నాయకత్వం వహించిన ఆయన గిరి దళం పేరుతో గిరిజన ప్రాంతాల్లో ఉన్న పొడు భూమి సమస్యలు, భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా సాయుద పోరాటంలో తన దళ సభ్యులు ఉట్ల శేషయ్య , సోయం గంగులు, ఉయ్యాల పుల్లయ్య, కోంద్రు చిన్న నాగులు, తదితర సహచరులుగా, పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, భూర్గంపాడ్, కొత్తగూడెం, ప్రాంతాలలో దళాలు జరిపిన దాడుల్లో గిరి ప్రసాద్ నాయకత్వం వహించిన గొప్ప ఆదర్శ నాయకుడు అని, సీపీఐ రాష్ట్ర ,జాతీయ ఉప కార్యదర్శి గా, యంయల్ఎ, యంపీగా ప్రజలకు సేవలను అందించారు అని వారు కొనియాడినారు. అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాడన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, వర్క్ అజిత్, బీవీ సత్యనారయణ, గిరి, ఆదినారాయణ, బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన నరసింహ గౌడ్



**మాడుగులపల్లి సీకే న్యూస్ ఏప్రిల్6:** మండల పరిధి కనేకల్ గ్రామానికి చెందిన గంటేకంపు నిరోషా కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతూ శుక్రవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల యువ నాయకుడు బిజెపి ఉయ్యాల నరసింహ గౌడ్ తన ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించారు. తన కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మామిడి వెంకన్న, గోగుల బిక్షం, గంటకపు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఏప్రిల్ 6:** మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ సతీమణి బోయ నవనీత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంటే అట్టి విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అపోలో ఆసుపత్రిలో చేర్పించి తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించి ఇటీవలే ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన బోయ దేవేందర్ సతీమణిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి సతీమణితో కలిసి ఇంటికి వచ్చి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా

**సన్న బియ్యం సంబురం..**

సన్న బియ్యం బియ్యం లబ్దిదారుడు అయినా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ ఇంట్లో వారి కుటుంబంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి సతీమణితో కలిసి సన్న బియ్యం తో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధిష్టానం నిర్ణయం మేరకు సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో ఎమ్మెల్యేలు, మంత్రులు భోజనం చేయాలన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేయడం సంతృప్తినిచ్చింది అని అన్నారు. పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టే పథకం తెచ్చిన ప్రభుత్వ ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నారు. గతంలో దొడ్డు బియ్యం పెట్టినప్పుడు దళారులు రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడేవారని,సన్నబియ్యం ద్వారా నిజమైన పేదలు లబ్ది చేపడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పండించేందుకు బోనస్ ఇస్తూ రైతులను ఇంకా ప్రోత్సహించాలని కోరుతున్నానని ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన రానున్న రోజుల్లో ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బోయ రామచంద్రం, కడగంచి జనార్దన్, కడగంచి వెంకటేశం, చీరిక అంజిరెడ్డి, ఉబ్బు వెంకటయ్య, చింతల దేవరాజు, రాచకొండ భార్గవ్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య, మాదగోని శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.

**గ్రామ శాఖ కమిటీ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు. రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 06.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
ఇందిరమ్మ రాజ్యం లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని కంచనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో వెంకటేశం ప్రభుత్వ చౌక దుకాణం వద్ద ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. అనంతరం బుచ్చిరెడ్డి స్వయంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కా జంగారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ కుమార్ రెడ్డి వడ్డెబోయిన వెంకటేశం గ్రామశాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా





**ఏప్రిల్ 06 (సి కె న్యూస్) చేగుంట :** సీతారామ కళ్యాణం చేగుంట మండల కేంద్రంలో ఆదివారం నాడు, అయిత పరంజ్యోతి కుటుంబం సతీసమేతంగా, సీతారామ కళ్యాణం లో పాల్గొనారు, అయిత పరంజ్యోతి మాట్లాడుతూ చేగుంట పంచముఖి హనుమాన్ గుడిలో సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించి ఓడిబియ్యం హెూమం నిర్వహిస్తూ వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించాము, హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన ఘట్టం ఈ ఉత్సవం రాముడు సీతి యొక్క ఘట్టం,
సీతారామ కళ్యాణం,
రాముడు విష్ణు యొక్క అవతారం శీతలక్ష్మి దేవి వారి వివాహం జనకుడి ఆశ్రమంలో జరిగింది జనకుడు సీతను పెంచిన తండ్రి మరియు అతని తన కుమార్తెకు స్వయంవరం ఏర్పాటు చేశారు, నాడు సీతారాముల కళ్యాణం ఉత్సవంలో, నేను నా కుటుంబ సతిసమేతంగా, పాల్గొన్నందుకు చేగుంట మండల ప్రజలకు సీతారామ కళ్యాణం శుభాకాంక్షలు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, వెంకటలక్ష్మి రఘురాములు, దివాకర్, సుధాకర్, పోలీస్ రాజు, తుమ్మ లక్ష్మణ్, ముత్యాలు, నరేష్, పూర్ణచందర్, మహేష్, కట్ట శీను, బంజారి శీను, రాజు, మహేష్, సురేష్,
వడ్ల నవీన్, స్టార్ నర్సింలు, పోచయ్య, నర్సింలు, రాములు, ప్రవీణ్, శీను, తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాపురం లో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం

**పట్టువస్త్రాలు సమర్పించిన తాజా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా దంపతులు**

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 6 సిద్ధాపురం గ్రామంలో శ్రీ రామనవమి పురస్కరించుకొని సీతారామాలయ మండపంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభావంగా నిర్వహించారు. తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా దంపతులు శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు సిద్ధాపురం గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు. తదనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పానకాన్ని స్వీకరించి అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ కరుణాకర్ రెడ్డి , రామలక్ష్మ రెడ్డి తుమ్మల మురళీధర్ రెడ్డి నర్సిరెడ్డి, దశరథరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, సిద్ధారెడ్డి, పాపయ్య, బిక్షాపతి, నాగం సత్తిరెడ్డి దేవరపల్లి అజయ్ సేన రెడ్డి రామభక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపురం లో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం





పట్టువస్త్రాలు సమర్పించిన తాజా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా దంపతులు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 6 సిద్ధాపురం గ్రామంలో శ్రీ రామనవమి పురస్కరించుకొని సీతారామాలయ మండపంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభావంగా నిర్వహించారు. తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా దంపతులు శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు సిద్ధాపురం గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు. తదనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పానకాన్ని స్వీకరించి అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ కరుణాకర్ రెడ్డి , రామలక్ష్మ రెడ్డి తుమ్మల మురళీధర్ రెడ్డి నర్సిరెడ్డి, దశరథరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, సిద్ధారెడ్డి, పాపయ్య, బిక్షాపతి, నాగం సత్తిరెడ్డి దేవరపల్లి అజయ్ సేన రెడ్డి రామభక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత. గ్రామ శాఖ కమిటీ మరియు అధ్యక్షులు ఆధ్వర్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగాపురం సాఈశ్వర్ %ం/శీ% బాశయ్య గారికి 60000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండు చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడిగే నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడిగే మైసయ్య సీనియర్ నాయకులు మునుకుంట్ల ఎల్లయ్య కొత్తపల్లి దశరథ గంధమల్ల నర్సింహా బోడిగే వెంకటేష్ నీళ్ల పాండు పెదగోని రాజు గంగదారి యాదయ్య బోడిగే రాజు కుమార్ బొడ్డుపల్లి మహేష్ పాముకుంట్ల భాస్కర్ ఎర్ర మహేష్ గోపగోని వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారులి



# ఘనంగా ముగిసిన శ్రీదేవి వసంత నవరాత్రోత్సవములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో తేది 30.03.2025న ప్రారంభమైన శ్రీ అమ్మవారి "వసంత నవరాత్రోత్సవముల" వైభవముగా ముగిసినవి. ఆదివారం ఉదయం 5.00 గం?లకు సుప్రభాతసేవ, ప్రాతః కాలర్చన, మూలమంత్ర అనుష్టానం, చండీసప్తసతీ పారాయణము పూర్ణాహుతి, అవబృదము, ఆశీర్వచనము నిర్వహించబడినవి. అనంతరం 2.30 గం?ల నుండి మల్లెపూలతో "లక్షకుమార్చన", "శ్రీ లలితా సహస్రనామహవనము, రాత్రి 7.30 గం?లకు నీరాజన మంత్రపుష్పము అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుపబడినవి. ప్రత్యేకంగా శ్రీరామనవమి సందర్భంగా దేవస్థానం తరపున భక్తులకు పులిహోర ప్రసాదం, పానకం తయారు చేసి వితరణ చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, అర్చకులు, ఋత్వికులు, సిబ్బంది పాల్గొన్నారు. రాత్రి 10.00 గంటలకు "బలిహరణ" మరియు "కలశోద్వాసన" కార్యక్రమాలు దేవస్థాన వేద పండితులు, అర్చకులు, ఋత్వికులచే నిర్వహించబడును.

పెద్దమ్మతల్లి ని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రగారు, ఖమ్మం జిల్లా జడ్జి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ ఎం.ఎం.డి. కృష్ణవేణి, దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమీషనర్ కె.సంధ్యారాణి , దేవాదాయ ధర్మాదాయ శాఖ జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి అంజనాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం ను అందచేసినారు.

# పల్లెర్ల గ్రామంలో అంగరంగా వైభావంగా సీతారాములవారి కళ్యాణం

- భక్తులకు అన్నదానం చేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం)ఏప్రిల్ 6 పల్లెర్ల గ్రామంలో శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీ సీత రామాలయ మండపంలో అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభావంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు. తదనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు పానకాన్ని స్వీకరించి

భక్తులకు అన్నదానం చేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామభక్త కమిటీ ఆధ్వర్యంలో కమిటీ పెద్దగా తండా నర్సింహ్మా,తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి,ఎదుళ్ళ మల్లారెడ్డి,సోలిపురం నర్సింహారెడ్డి, లోడి ఆనంద్,సోలిపురం వెంకట్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి,నోముల మల్లయ్య,ప్రతాపరెడ్డి,గుణవేణి స్వామి, సోలిపురం నర్సింహా రెడ్డి,సామ నరేందర్ రెడ్డి,డీలర్ వెంకటేష్, పొడుగు వెంకటేష్, లోడి శ్రీహరి, శోభన్ బాబు ,పెసరికాయల నర్సిరెడ్డి, సుదర్శన్,శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి, రవికుమార్,మణికాంత్,రాజశేఖర్,గోపీనాథ్, నవీన్,నరేష్ రామభక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో యాత్రికులకు పలు సేవలు అందించిన ఆలయ కమిటీ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 06,**

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం బాబాకు అభిషేకం జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. శ్రీ రామనవమి కి విచ్చేసిన యాత్రికులకు భక్తులు అందజేసిన విరాళాలతో ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు ఉదయం పానకం మజ్జిగ ప్రసాదం పంపిణీ చేశారు.

మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు దంపతులు బాబా ఆలయంలో పూల అలంకరణ చేయించారు.

పలువురు భక్తులు విరాళాలు అందించగా విచ్చేసిన యాత్రికులకు పలు సేవలు అందేలా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** : మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు తుమ్మల మురలీధర్ రెడ్డి జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ మండల కార్యదర్శి బబ్బూరి శివలింగం భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య యాస వెంకట్ రెడ్డి రాగడి మచ్చ గిరి గౌడ్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్బవి స్ నరసింహారావు బిజెపి నాయకులు పరకాల రాంబాబు స్వామి గడ్డం స్వామి డాక్టర్ రాజుఎలిమినేటి రమేష్ బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ బొజ్జ పవన్ సూర్య బండారు సాయి తదితరులు పాల్గొన్నారు

# అన్నారుగూడెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..





**ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినేని సత్యమయ్య ఆధ్వర్యంలో మహా అన్నదానం..**

**ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, నాయకులు..**

**తల్లాడ ఏప్రిల్ 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నిమ్మగూడెంలో సవళ్ళ వద్ద ఉన్న రాములవారి దేవాలయంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినేని సత్యమయ్య ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పీటలపై భూమా శ్రీను, లక్ష్మీ దంపతులు కూర్చున్నారు. పూజారి ప్రత్యేక పూజలు చేసి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు, మహిళలు హాజరై కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమ్మినేని చలపతిరావు, పొన్నం వెంకటేశ్వర్లు, దిరిశాల శ్రీను, బట్టు రాములు, గుమ్మా నరేష్, నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మారెళ్ళ దేవేంద్రరావు, దుగ్గినేని వెంకటయ్య, సూదా హనుమంతరావు, చింతల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామంలో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న భక్తులు.







**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.**

యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని లింగరాజు పల్లి . గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు, ఆనవాయితి ప్రకారం ఇక్కడ శ్రీరామ నవమి రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో ఎదురుకోళ్ల ఘట్టం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది, శ్రీరాముడు అశ్వావాహనంపై సీతమ్మ సంప్రదాయ పల్లకిలో దేవాలయం నుంచి కల్యాణోత్సవం కోసం దేవాలయ ప్రాంగణంలోకి మండపానికి తరలించారు, అనంతరం ఆలయాల కళ్యాణ మండపాలలో ఆలయ అర్చకులు వేద పండితుల బృందంచే వైష్టవ సాంప్రదాయంలో గుడి చైర్మన్ గంధమల్ల గోపాల్ మరియు కమిటీ సభ్యుల సమక్షంలో ,స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, భక్తులు వడి బియ్యం కట్న కానుకలను భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్నారు, స్వామి వారి కళ్యాణం మహోత్సవానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు దాతలు గ్రామ పెద్దలు కలిసి అన్నదానం ఏర్పాటు చేసినారు,ఈ కార్యక్రమాలలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు సంఘం, వర్కుడు పెల్లి, గోకారం ,గొల్లపెల్లి,నాగారం. గ్రామాలలో ఈరోజు వలిగొండ మండలం బిజెపి పార్టీ కోకన్వీనర్ కందుల తానేష్ గౌడ్ సమక్షంలో, బీజేపీపార్టీ 45ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది, కందుల తానేష్ గౌడు మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ భారత దేశంలోప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోని ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారనిపేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం.

**మండలం బిజెపి పార్టీ కో కన్వీనర్ కందుల తానేష్ గౌడ్.**



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు సంఘం, వర్కుడు పెల్లి, గోకారం,గొల్లపెల్లి,నాగారం. గ్రామాలలో ఈరోజు వలిగొండ మండలం బిజెపి పార్టీ కోకన్వీనర్ కందుల తానేష్ గౌడ్ సమక్షంలో, బీజేపీపార్టీ 45ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది, కందుల తానేష్ గౌడు మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ భారత దేశంలోప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోని ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారనిపేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన అడపా అనిల్

**తల్లాడ, ఏప్రిల్ 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ కలిసి శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై చర్చించారు. అంతేకాకుండా తల్లాడ మండలంలోని పలు సమస్యలను దయానంద్ దృష్టికి అనిల్ తీసుకెళ్లారు. తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కరించి మండలాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని దయానంద్ అనిల్ కు తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన దయానంద్ కు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ వీరబాబు ముదిరాజ్ మల్లిడి గాంధీ తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# చలివేంద్రం ఏర్పాటు.

ప్రారంభించిన వారు.డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.**

అరూరు గ్రామం లో చలి వేంద్రం ప్రారంభించిన వలిగొండ మాజీ.%గ్గుజ% వాటికి పద్మ అనంత రెడ్డి కసిరబోయిన లింగయ్య అధ్యక్షులు గోర్ల కాపరుల సహకార సంఘం అరూరు ఆధ్వర్యంలో, ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే కార్యక్రమంలో %ణజజ% ఉపాధ్యక్షులు వాటికి అనంత రెడ్డి,గ్రామ శాఖా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖా ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, గుట్ట డైరెక్టర్ కరుణాకర్, పాల సంఘం డైరెక్టర్ రెబ్బస్ సత్తయ్య,కాంగ్రెస్ నాయకులు తుమ్మల శీనువాస్ చంద్రయ్య, చెమ్మయ్య , అంజయ్య చారి, పెంటయ్య, షరీఫ్, ఆకుల

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించిన తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు



**తల్లాడ ఏప్రిల్ 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావం సందర్భంగా తల్లాడ పలు గ్రామాల్లో మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ గారు ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు గారు పాల్గొన్నారు తల్లాడ లోని బీజేపీ జండా దిమ్మె దగ్గర జండా ఎగరేసి మల్లారం గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి అదే గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు రాయల రమేష్ చల్లా రాము బాలాజీ నాయక్ చౌద నాగేశ్వరరావు సంగీతం సాయిచంద్ అన్నవరపు సత్యనారాయణ పోతురాజు అభి కటిక నరసింహారావు ఉదయగిరి రామారావు చల్ల నరేష్ పెరిక కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం. పాల్గొన్నా స్థానిక ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీరామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల ద్వారా, గుడి చైర్మన్ కుంభం సాగర్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు,ముఖ్యఅతితులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించినారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు ఎన్ఎస్ఈఐ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరికొండ రమణమ్మను పరామర్శించిన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు..



**తల్లాడ ఏప్రిల్ 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హెూటల్ అధినేత సరికొండ రమణమ్మను తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కమిటీ చైర్మన్ మువ్వా విజయబాబు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమణమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మి పద్మావతిని, నాయకులు సరికొండ అప్పలరాజు ను ఆప్యాయంగా పలకరించి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వర్గీయ సరికొండ వీరంరాజుకు, మువ్వా విజయ బాబుకు స్నేహపూర్వ సంబంధం ఉండటంతి ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

**పెబ్బేరు ఏప్రిల్06 (సి కే న్యూస్)**
ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో 99 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన శాఖాపురం గ్రామ విద్యార్థి ఆకాశం ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే తర్ఫీదునిస్తూ ఉన్నత చదువులు చదివిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగాభారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం..

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి...**

**ఎల్బీనగర్, ఏప్రిల్ 06, (సి కే న్యూస్)**మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వివిధ ప్రాంగణాల బొమ్మల గుడి చౌరస్తా, ప్రియదర్శిని కాలనీ, కుంట్లూర్ రోడ్డు వై - జంక్షన్ వద్ద భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా నగరేసి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీజేపీ 45 ఏళ్ల ప్రస్థానంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిందని, ప్రధానంగా గ్రామాలు, పేదలు, రైతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అలాగే, పార్టీ కార్యకర్తల త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో కూడా



పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కార్యకర్తల కృషి పట్టుదలతోనే ఈరోజు దేశంలోనే కాకుండ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని, ఇది పార్టీ కార్యకర్తల కృషి ఫలితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, ముత్యం రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రాములు కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**(సి కే న్యూస్) నందవరం మండలం ఏప్రిల్ 6తేదీ.**నందవరం మండల పరిధిలో ముగతి గ్రామం లో శ్రీ సీతారాముల కల్యాణం కమనీయం గా జరిగింది. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు అధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చనాలా నడుమ శ్రీ ఆంజనేయ స్వామికి, ఉత్సవ మూర్థులు సీతారామ సహిత లక్ష్మణ స్వామి వారికీ పాలు, పెరుగు, తేనె,కొబ్బరినీరు వంటి వివిధ పళ్ళ రసాలు ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో పాంచరాత్ర ఆగమం ప్రకారం అభిజిత్ లగ్నం లో ఆయా గ్రామాల్లో ముగతి రామలక్ష్మణుల ఆలయం నందు శ్రీ బెల్డెన్ స్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కమనీయం గా నిర్వహించారు. ముందుగా విశ్వక్ సేనా పూజ, పుణ్యాహవచనం, గణపతి పూజ, కంకణ ధారణ, మాంగళ్య ధారణ చేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు,భాజా భజంత్రీలు నడుమ శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను తిరుచ్చిపైన వేంచింప జేసి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గురవాయి గూడెంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సుందర సీతారామస్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.



**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 6 (సి కే న్యూస్)** జంగారెడ్డిగూడెం మండలం గురవాయగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సుందర సీతారామస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకములు తదుపరి అర్చకులు కాళ్లకూరి శంకర్ మహేష్ శర్మ ఆధ్వర్యంలో వైజాగ్ వాస్తవ్యులు శ్రీ మద్ది త్రినాధ రెడ్డి శరణ్య దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించి స్వామివారికి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవేతంగా జరిపించారు. సీతారామస్వామి ఆలయానికి శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారిని ఆర్.వి చందన స్వామివారికి పట్టు వస్త్రములు పూజా ద్రవ్యములు ప్రసాదములు అందజేశారు . ఈ కళ్యాణ నిమిత్తం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు గుళ్ళపూడి అప్పల లక్ష్మీనారాయణ రాజు దంపతులు నల్లపూసలు,సూత్రాలు , సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి గోపీనాథ ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ పాలపర్తి శ్రీనివాస్ గారూ కి పెద్దలకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మరియు అన్న సమారాధన అంగరంగ వైభవంగా జరిగినది ఇట్లు శ్రీ సీతారామ స్వామి ఆలయం గురవాయిగూడెం.

## గోకుల పారిజాత గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం కు పోటెత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 6 (సి కే న్యూస్)** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో ఉదయం శ్రీ స్వామివారి ఆరాధన తోమాల సేవ తీర్థప్రసాద్ గోష్టి అనంతరం భక్తులకి దర్శనం ఇచ్చారు ఈరోజు జిల్లా నలుమూల నుండి శ్రీకాకుళం విజయనగరం తూర్పుగోదావరి కృష్ణాజిల్లా పశ్చిమగోదావరి టూరిస్ట్ యాత్ర బస్సులు భక్తులకి ఆలయాలు ద్వారకాతిరుమల, మద్ది ఆంజనేయస్వామి పారిజాతగిరి మీదుగా శ్రీ స్వామివారిని దర్శనం కల్పించినా టూరిస్ట్ యాత్ర బస్సులు, తిరుగు ప్రయాణంలో కూడా ఆలయం వద్దకి స్వామివారి భక్తులు దర్శనం కల్పించినారు. వందలాదిగా వచ్చిన భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికిల రాంబాబు ప్రత్యేక ఏర్పాట్లు చేయించినారు. శ్రీ స్వామివారి తీర్థ ప్రసాద, వడపప్పు పానకం ఏర్పాటులు చేసినారు భక్తులు స్వీకరించారు ఈరోజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ కంది బాలకృష్ణారెడ్డి శ్రీమతి సీతామహాలక్ష్మి సీత హాస్పిటల్ వారు శ్రీ స్వామివారి ఈ ప్రసాదం ఉభయదాలుగా వ్యవహరించారు వీరికి ఆలయ అర్చకులు నల్లూరి ఋషికేశ్ ఆచార్యులు కుమారాచార్యులు రాఘవాచార్యులు స్వామివారి వస్త్రాలు ప్రసాదాలతో సన్మానించారు.

జంగారెడ్డిగూడెం పట్టణంలో ప్రధాన రామాలయం దేవాలయం కు శ్రీ స్వామివార్లకు అమ్మవారు కు పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఆలయ కార్య నిర్వహణది కారి ద్వారా పారిజాత గిరినుండి



ఆలయ అర్చకులు నల్లూరు రిషికేశ్ ఆచార్యులు సిబ్బంది శ్రీ స్వామివారి పట్టు వస్త్రాలు తలంబ్రాలు,సమర్పించారు తెలియజేసినారు.